# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 05 / సంచిక : 6 / జనవరి - 2018 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం




నూతన సంవత్సరం సందర్భంగా నారాయణ వైద్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు, పురపాలక శాఖా మాత్యులు గౌ॥ డా॥ పి. నారాయణ గారికి శుభాకాంక్షలు తెలుపుతున్న మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వీరనాగి రెడ్డి గారు, నారాయణ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాం సతీష్ గారు, డా॥ యస్. సతీష్ గారు మరియు నారాయణ డెంటల్ కళాశాల సిబ్బంది

## "వైద్యరంగంలో వటవృక్షం..." ప్రజారోగ్య భద్రతే స్థిరాభిప్రాయం

# "ఆరోగ్యమస్తు పథకం"



*మొగ్గ సంపూర్ణంగా విచ్చుకుంటేనే అటు సౌరభం ఇటు సౌకుమార్యంతో పాటు చూసే వారికి అది ఆనందం కలిగిస్తుంది. ఆ మొక్క ఏపుగా పెరిగి శాఖోపశాఖలుగా విస్తరిస్తేనే వటవృక్షంలా ఖ్యాతి పొందుతుంది. సృష్టిలో ఏదైనా వికసిస్తేనే దానికి పరిపూర్ణత సిద్ధిస్తుంది. దాని నుంచే జ్ఞాన, మనోవికాశాలు వెల్లివిరుస్తాయి. శాస్త్రం, సాంకేతికత ఇలా ఏ అంశంలోనైనా ప్రయోగపూర్వకంగా అభ్యసిస్తూ ముందుకు సాగేవారే అభివృద్ధి సాధిస్తారు. పై లక్షణాలను పూర్తిగా పుణికి పుచ్చుకొన్న పరిపూర్ణ పరుషుడు నారాయణ వైద్య సంస్థల వ్యవస్థాపకులు గౌ॥ డా॥ పి. నారాయణ గారు.*

"ఆరోగ్యమస్తు" పథకం ఆరోగ్య రంగంపై ప్రత్యేకమైన మార్పు తీసుకొచ్చింది. ఉచిత వైద్య సేవలందిస్తూ ప్రజారోగ్యానికి పూర్తి బాసటగా నిలిచిందని చెప్పక తప్పదు. గత 5 సం॥ల క్రితం కొన్ని సేవలతో ప్రారంభమై నేడు అనేక వ్యాధులకు ఈ పథకం ద్వారా చికిత్సలు, అవసరమైన మందులు, కొన్ని రకముల పరీక్షలు ఉచితంగా అందిస్తున్నారు. ఈ పథకం ద్వారా లబ్దిపొందిన అత్యధిక శాతం ప్రజలు నేడు ప్రశాంత జీవనం గడుపుతున్నారన్నది అక్షర సత్యం

ఈ పథకం సజావుగా సాగాలంటే సమర్ధంగా అమలుచేయగల వ్యవస్థ చాలా అవసరం, హాస్పిటల్ లోని సాంకేతికత, వైద్య నిపుణులు, సేవలందించే సిబ్బంది, సౌకర్యాలు బలోపేతంగా వుంటేనే పథకాలు సమర్ధంగా అమలుచేయగలుగుతాం. అందుకే మేలిమి ప్రమాణాలు అద్భుత సాంకేతికత, సామర్థ్యం గల వైద్య నిపుణులు, అర్హత పొందిన సిబ్బంది సారధ్యంలో నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా ఉన్నత సేవలు అందిస్తూ ఐదు వసంతాలు పూర్తయిన సందర్భంగా ఉన్నత స్థాయి హంగులతో మరిన్ని వైద్య సేవలను కలుపుకొని ఆరోగ్య భద్రత వైపు వడివడిగా అడుగులు వేస్తుంది.

***ఆరోగ్యమస్థు పథకం కింద సాధారణ వ్యాధులు, ప్రసవాలు, చిన్నపిల్లల వైద్యం, జీవన శైలి వ్యాధులు ల్యాబొరేటరి సంబంధిత పరీక్షలు ఉచితంగా అందించడమే గాక, అవసరమైన మందులు కూడా ఉచితంగానే ఇవ్వబడును.***




## మెడికల్ మైక్రోబయాలజీ సదస్సులో వైద్యచికిత్స విధానాలపై సమగ్ర చర్చలు

21వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ మెడికల్ మైక్రోబయాలజి ఉభయ తెలుగు రాష్ట్రాల విభాగం సదస్సు 2018 జనవరి 19, 20, 21వ తేదీలలో నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాల ప్రాంగణంలో జరిగింది.

ఈ కార్యక్రమానికి డా॥ ఎన్.టి.ఆర్ యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ డా॥ సి.వి రావ్, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డా॥ రాజారావు, నారాయణ మెడికల్ కళాశాల



ప్రిన్సిపాల్ డా॥ జి. వీరనాగిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులు డా॥ అశోక్‌రెడ్డి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ మెడికల్ మైక్రోబయాలజి ఉభయ తెలుగు రాష్ట్రాల విభాగం మాజీ అధ్యక్షులు డా॥ కె.ఆర్.ఎల్ సూర్యకిరణి, సెక్రెటరీ డా॥ డి.ఎస్ మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డా॥ పి. శ్రీనివాసుల రెడ్డి మరియు నారాయణ మెడికల్ కళాశాల హాస్పిటల్ ఇన్‌చార్జ్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాంసతీష్ గార్లు ముఖ్య అతిధులుగా పాల్గొని జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సదస్సులో నిరంతర వైద్య చికిత్సా పద్ధతులను గూర్చి, వాటి విధానముల గూర్చి చర్చించారు, అందులో ప్రస్తుత ప్రపంచంలోని వైద్య చికిత్సా విధానంలో ఒక పెద్ద సమస్య అయిన, అత్యంత ప్రాముఖ్యమైన యాంటిబయాటిక్ మందుల ప్రభావమును, వాటి అనుచిత చర్యలను గూర్చి, పరిశోధనా

*తరువాయి... 3 పేజీలో*

2వ పేజీలో... తెలుసుకోండి తెలియజేయండి
3వ పేజీలో... పుండ్ల నుండి పురుగుల తీసివేత
4వ పేజీలో... స్పందన ప్రశ్నా - సమాధానం
5వ పేజీలో... అదుపులేని మధుమేహమే... కిడ్నీ ముప్పుకు చిరునామా
6వ పేజీలో... వైద్య ఆచార్య సంక్షిప్త సమాచారం

# వైద్య సేవలందించే విభాగాలు వాటి వివరాలు మీ సౌకర్యం కోసం తెలుసుకోండి... తెలియజేయండి

**మెరుగైన వైద్యసేవలందించాలనే ఒక గొప్ప ఆశయంతో, పట్టణ, గ్రామీణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించాలన్నదే నారాయణ హాస్పిటల్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర గౌరవ మంత్రివర్యులు డా॥ పొంగూరు నారాయణ గారి సంకల్పం.**

**సులభంగా గమ్యం చేరాలంటే మనం నడిచే దారిలో దూరం, ఎత్తుపల్లాలు, అలాగే ఏవైపు పొలాలు, ఏవైపు గృహసముదాయముంది అనేది అవగాహన వుంటే తేలిగ్గా గమ్యాన్ని చేరుకుంటాం.**

**అలాగే ఎన్నో విభాగాలు... సంపూర్ణ శస్త్ర చికిత్సలు అందిస్తూ... విశాల భవన సముదాయం గల హాస్పిటల్ గురించి తెలుసుకోవడం ఎంతో ముఖ్యం... గ్రామీణ, పట్టణ పరిసరజిల్లా ప్రాంత వాసులకు పూర్తి అవగాహన కల్పించేందుకు... అలాగే ఎంతో మంది వ్యాధిగ్రస్తులు మరియు వారి బంధువుల కోరికమేరకు హాస్పిటల్ అందులో అందించే సేవల గురించి తెలియజేస్తున్నాము.**

**మొదటిగా నారాయణ హాస్పిటల్ గురించి :**

నారాయణ హాస్పిటల్ 1450 పడకలు కలిగి, 26కి పైగా స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ విభాగాలు 23 ఆపరేష థియేటర్లు, 200 కి పైగా అత్యవసర చికిత్సా పడకలతో దక్షిణ భారతదేశంలో ఒక విశిష్ట ఆరోగ్య ఆలయం అని చెప్పవచ్చు. సుమారు 600 కి పైగా అనుభవం, నాణ్యమైన, అధునాతన సేవలందించ గలిగిన డాక్టర్ల బృందం నారాయణ హాస్పిటల్ నందు అందుబాటులో ఉన్నారు. ఎలాంటి వ్యాధిని అయినా నిర్ధారించ గల అధునాతన వైద్య పరికరాలు ఒక్క నారాయణ హాస్పిటల్ నందు మాత్రమే అందుబాటులో కలవు. గుండె వ్యాధుల మొదలు దంత వ్యాధుల వరకూ అన్నీ వ్యాధులకు ఒకే చోట వైద్యం లభించే ఏకైక హాస్పిటల్ నారాయణ.

నారాయణ హాస్పిటల్ లో ఎలాంటి



సౌకర్యాలు ఉన్నాయి. ప్రజలకు నారాయణ హాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలు ఏమిటి, మీకు ఏదైనా సందేహాలు, సమస్యలు వస్తే ఎవరిని సంప్రదించాలి, నారాయణ హాస్పిటల్ యొక్క ప్రత్యేకతలు ఏమిటి తదితర వివరాలు మీకు అందిస్తున్నాము.

నారాయణ హాస్పిటల్ నందు సౌకర్యాలు : మొదటగా "నారాయణ ఆరోగ్యమస్తు" ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశ్యం కొన్ని రకాల వ్యాధులు ఆరోగ్యశ్రీ అనగా డా॥ ఎన్.టి.ఆర్. వైద్య సేవా పథకం పరిధిలోకి రానటువంటి వ్యాధులకు ఈ నారాయణ ఆరోగ్యమస్తు పథకం ద్వారా నారాయణ జనరల్ హాస్పిటల్ నందు ఉచిత వైద్య సేవలు అందించే విధంగా డా॥ నారాయణ గారు ఈ పథకాన్ని తన సొంత నిధులతో 2014వ సంవత్సరంలో ప్రారంభించారు. ఈ పథకం యొక్క ప్రయోజనాలు ఏమిటంటే హాస్పిటల్‌కు వచ్చి పోయే వారికి అనగా ఔట్ పేషంట్లకు డాక్టరు ఫీజు పూర్తిగా ఉచితం మరియు ఎక్స్‌రే, గుండెకు సంబంధించిన ఈసీజి, రక్త పరీక్షలలో రక్త శాతం తోపాటు కంప్లీట్ బ్లడ్ పిక్చర్, షుగర్ పరీక్ష, కిడ్నీల పరీక్ష మరియు మూత్రపరీక్షలు ఉచితంగా చేయబడును పై పరీక్షలు అన్నీ రోగి యొక్క వ్యాధి అవసరతను బట్టి నిర్వహిస్తారు. సుమారుగా 1000 రూపాయల వరకూ ఖర్చు అయ్యే ఈ వైద్య సేవలు మీకు ఉచితంగా అభిస్తాయి. ఈ గొప్ప అవకాశము రాష్ట్రంలోని ఏ ప్రైవేటు హాస్పిటల్‌లో కూడా లభించవు. అలాగే వ్యాధి యొక్క తీవ్రతను బట్టి అవసరమైనచో ఇన్‌పేషంట్‌గా బెడ్ మీద చేరిన వారికి డాక్టరు ఫీజు, నర్సింగ్ ఛార్జీలు, బెడ్ ఛార్జీలు, భోజనము, ఆపరేషన్ ఛార్జీలు, అందుబాటులో ఉన్న మందులు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా అందిస్తారు. బస్సులో వచ్చి పోయే వారికి మధ్యాహ్నం కేవలం 10 రూపాయలకే భోజనం అందించబడును.

నారాయణ హాస్పిటల్ అందిస్తున్న మరో అద్భుత పథకం "నారాయణ మాతృసేవా పథకం" ఈ పథకం ఇప్పటికే నెల్లూరు జిల్లానే కాకుండా పరిసరప్రాంత వాసులకు కూడా ఒక వరంగా మారింది. గర్భిణీ స్త్రీలకు మరియు చిన్నపిల్లలకు పూర్తి ఉచిత వైద్య సేవలు అందించే గొప్ప పథకమే ఈ నారాయణ మాతృసేవా పథకం. గర్భం దాల్చిన రోజు నుండి కాన్పు అయ్యే వరకు, పురిటిబిడ్డ నుండి 12 సంవత్సరముల వయస్సు వరకు అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందించబడును. అంతే కాకుండా కాన్పు కోసం నేరుగా కూడా సంప్రదించి ఉచిత ప్రసూతి సౌకర్యం పొందవచ్చు. ఈ పథకం గురించి సందేహాలకు నారాయణ మాతృసేవా ప్రత్యేక కౌంటర్ నందు గానీ 9490166055 నంబరును గానీ సంప్రదించవచ్చు.

ఆరోగ్యశ్రీ అనగా డా॥ ఎన్.టి.ఆర్ వైద్య సేవా పథకం, ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ఇతర మెడికల్ ఇన్సూరెన్స్ కలిగిన వారికి వైద్య సేవా సౌకర్యం కలదు. ఇందుకోసం మీరు ఎలాంటి సందేహాలు ఉన్నా హాస్పిటల్ రిసెప్షన్ నందు గానీ, మరియు జనరల్ హాస్పిటల్ లో కంటి అద్దముల షాపు ఎదురుగా ఉన్న ఇన్సూరెన్స్ ఆఫీసు నందు గానీ సంప్రదించండి, లేదా 7331170067 నంబరును సంప్రదించవచ్చు.

## ఇప్పుడు మీకు నారాయణ హాస్పిటల్‌లో ఉండే సదుపాయాలు, జనరల్ హాస్పిటల్ నందు ఏయే వ్యాధులకు ఎక్కడ చికిత్స పొందాలో తెలుసుకుందాం.

### 1వ అంతస్థులో అందించు వైద్య సేవలు

**కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగం :** అన్ని రకముల కాన్పులు, స్త్రీలకు సంబంధించిన గర్భకోశ వ్యాధులకు సంబంధించిన సమస్యలకు చూడబడును.

**చిన్న పిల్లల వ్యాధుల చికిత్సా విభాగం :** చిన్నపిల్లలకు సంబంధించి, పురిటి బిడ్డ నుండి 12 సంవత్సరముల వయస్సు వరకూ అన్ని రకముల వ్యాధులకు స్పెషలిస్టు డాక్టర్లచే చూడబడును.

### 2వ అంతస్థులో అందించు వైద్య సేవలు

**కీళ్లు మరియు ఎముకల వ్యాధుల చికిత్సా విభాగం :** ఈ విభాగంలో అన్ని రకముల ఎముకల వ్యాధులు, కీళ్ల వ్యాధులకు సంబంధించి, నడుమునొప్పి, విరిగిన ఎముకలు, మోకాళ్ల నొప్పులు తదితర వ్యాధులకు చూడబడును.

**కంటి వ్యాధుల చికిత్సా విభాగం :** కంటికి సంబంధించిన కంటి ఆపరేషన్లు, కంటి వైద్య చికిత్సల కొరకు స్పెషలిస్టు డాక్టర్లచే చూడబడును.

### 3వ అంతస్థులో అందించు వైద్య సేవలు

**జనరల్ మెడిసిన్ విభాగం :** విషజ్వరాలు, బీపి, షుగర్, తదితర సాధారణ వ్యాధులకు స్పెషలిస్టు ఫిజీషియన్లచే చూడబడును.

**మానసిక వ్యాధుల చికిత్సా విభాగం :** మానసిక వ్యాధులు మతిమరుపు, భయం, ఆందోళన, దెయ్యం పట్టడం, అనుమానం, మద్యపానం మరియు ధూమపాన వ్యసనాలు తదితర సమస్యలకు స్పెషలిస్టు డాక్టర్లచే చూడబడును.

### 4వ అంతస్థులో అందించు వైద్య సేవలు

**జనరల్ సర్జరీ విభాగం :** ఈ విభాగంలో 24 గంటల కడుపు నొప్పి, వరిబీజము, హెర్నియా తదితర ఆపరేషన్లకు సంబంధించి స్పెషలిస్టు సర్జన్‌ల ఆధ్వర్యంలో చూడబడును.

**చెవి, ముక్కు, మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగం :** అన్ని రకముల చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధులకు సంబంధించి స్పెషలిస్ట్ డాక్టర్లచే చూడబడును.

### 5వ అంతస్థులో అందించు వైద్య సేవలు

**ఊపిరితిత్తులు మరియు శ్వాసకోశ వ్యాధుల చికిత్సా విభాగం :** నెమ్ము, దగ్గు, ఆయాసం, టీబి తదితర సమస్యలకు స్పెషలిస్టు డాక్టర్లచే చూడబడును.

**చర్మ మరియు సుఖవ్యాధుల చికిత్సా విభాగం :** అన్ని రకముల చర్మవ్యాధులు మొటిమలు, బొల్లి, సొరియాసిస్, మంగు, జుట్టు రాలుట, సుఖవ్యాధులు, ఎయిడ్స్ తదితర సమస్యలకు స్పెషలిస్టు డాక్టర్లచే చూడబడును.

**దంత వ్యాధులు :** పంటికి సంబంధించిన అన్ని రకములు అనగా పిప్పిపళ్లు, ఎత్తుపళ్లు, చిగుళ్ల సమస్యలు, పళ్లకు గార పట్టడం తదితర సమస్యలకు ప్రత్యేక దంత వైద్యశాలలో చూడబడును.

## ఇక నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అందించు సేవలు

ఆంధ్ర రాష్ట్రంలో సుమారు 10కి పైగా సూపర్ స్పెషాలిటీ విభాగాలు ఒకే చోట కలిగి మహానగరాలలో మాత్రమే అందుబాటులో ఉండే ప్రతిష్టాత్మక వైద్య సేవలు, ప్రపంచ స్థాయిలో నైపుణ్యం కలిగిన డాక్టర్ల పర్యవేక్షణలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను నెల్లూరు లాంటి చిన్న నగరంలో అందుబాటులోకి తెచ్చిన ఘనత ఒక్క నారాయణ హాస్పిటల్‌కే దక్కుతుంది.

### 1వ అంతస్థులో అందించు వైద్య సేవలు

**గుండె వ్యాధుల చికిత్సా విభాగం:**

భారతదేశంలో ఒక్క నారాయణ ఆసుపత్రిలో మాత్రమే అందుబాటులో గల అత్యంత అధునాతన క్యాథలాబ్ నందు కార్డియాలజిస్టల పర్యవేక్షణలో వైద్యసేవలు లభించును. గుండెపోటు, గుండె పెరుగుదల, గుండెకు స్టంట్‌వేయడం, యాంజియోగ్రామ్ తదితర సమస్యలకు వైద్యసేవలు అందించబడును.

**గుండె శస్త్రచికిత్సా విభాగం :** బైపాస్ సర్జరీ, గుండెలో రంధ్రములు, గుండె కవాటముల మార్పిడి తదితర శస్త్రచికిత్సలలో దేశ, విదేశాల్లో విశేషానుభవం గడించిన కార్డియోథొరాసిక్ సర్జన్లచే వైద్యసేవలు అందించబడును.

**న్యూరాలజి విభాగం :** పక్షవాతము, ఫిట్స్ మరియు ఇతర మెదడు నరముల వ్యాధులకు సంబంధించి ఒక్క నారాయణలో మాత్రమే అందుబాటులో ఉన్న 3టెస్లా MRI వంటి అధునాతన పరికరాలు, 24 గంటలు అందుబాటులో ఉండే స్ట్రోక్ యూనిట్ తోపాటు నిష్ణాతులైన న్యూరాలజిస్టల వైద్యసేవలు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మొదటి అంతస్తులో అందుబాటులో కలవు (బొటక్స్ ఇంజక్షన్ సదుపాయం కలదు)

**న్యూరోసర్జరీ విభాగం :** ప్రమాదాల వలన కలిగే మెదడు గాయాలు, వెన్నెముక గాయాలకు, దీర్ఘకాలిక వెన్నెముక సమస్యలు, మెదడులో కణితలు, గడ్డలు తదితర సమస్యలకు ఎండోస్కోపి, న్యూరోనావిగేషన్ వంటి అధునాతన పద్ధతులు, శస్త్రచికిత్సలు నైపుణ్యంగా చేయగలిగిన న్యూరోసర్జన్‌లసేవలు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మొదటి అంతస్తులో అందుబాటులో కలవు.

**నెఫ్రాలజి విభాగం :** కిడ్నీ వ్యాధులు, చిన్న వయస్సులో రక్తపోటు, కిడ్నీలు పూర్తిగా చెడిపోవడం, కిడ్నీ మార్పిడి మరియు డయాలసిస్ వంటి సమస్యలకు దక్షిణ భారతదేశంలో ప్రఖ్యాతి గాంచిన నెఫ్రాలజిస్టల పర్యవేక్షణలో వైద్యసేవలు అందించబడును.

**యూరాలజి విభాగం :** మూత్రనాళాలు, కిడ్నీలో రాళ్ళు, మూత్రాశయ వ్యాధులు, ప్రొస్టేట్ గ్రంధి సమస్యలు తదితర సమస్యలకు ఆధునిక లేజర్ మరియు ల్యాప్రొస్కోపి విధానం ద్వారా చికిత్స అందించే నైపుణ్యం కలిగిన వైద్య బృందంచే వైద్యసేవలు అందించబడును.

**మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజి విభాగం :**

ఉదరకోశ వ్యాధులు, కామెర్లు, గ్యాస్ట్రిక్ ట్రబుల్, అన్నవాహిక సమస్యలు తదితర సమస్యలకు ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా అందుబాటులో లేని సరికొత్త సాంకేతిక విలువలు కలిగిన ఎండోస్కోపి, కొలనోస్కోపి వంటి పరీక్షలు జరపగల సమర్ధవంతమైన గ్యాస్ట్రోఎంటరాలజిస్టల బృందంచే వైద్యసేవలు అందించబడును.

**సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజి విభాగం :** ఉదరకోశ శస్త్రచికిత్సలు, క్లోమగ్రంధి, అన్నవాహిక శస్త్రచికిత్సలు, గాల్బ్లాడర్ లో రాళ్లు, కడుపులో గడ్డలకు ల్యాప్రోస్కోపి శస్త్రచికిత్సా విధానం ద్వారా ప్రపంచస్థాయి వైద్య పరిజ్ఞానం కలిగిన సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజి నిపుణులచే వైద్యసేవలు అందించబడును.

**ప్లాస్టిక్ & కాస్మొటిక్ సర్జరీ విభాగం :** కాలిన గాయాలు, ప్రమాదాల వలన తెగిన అవయవాలను తిరిగి అతికించడం, శరీరంలో పేరుకు పోయిన అధిక కొవ్వును తగ్గించడం, శరీరాకృతి అందంగా తయారు చేయడం వంటి సమస్యలకు ప్లాస్టిక్ & కాస్మొటిక్ విభాగంలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన వైద్య బృందంచే వైద్యసేవలు అందించబడును.

**ఎండోక్రైనాలజి విభాగం :** షుగర్ వ్యాధుల, థైరాయిడ్ వ్యాధులు, ఊబకాయం, హార్మోన్ల సమస్యలు, చిన్నపిల్లల్లో హార్మోన్ల సమస్యతో ఎదుగుదల సరిగా లేకపోవడం తదితర సమస్యలకు పూర్తిస్థాయి వైద్య పరికరములతో, నైపుణ్యం కలిగిన ఎండోక్రైనాలజిస్ట్లచే వైద్యసేవలు అందించబడును.

**యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ విభాగం :** ఆపదలు చెప్పిరావు కానీ మేము ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటాం అంటూ రోడ్డు ప్రమాదాలు, గుండెపోటు, పక్షవాతం, రక్తపు వాంతులు, విషం తీసుకోవడం, అగ్నిప్రమాదాలు, ఉరివేసుకోవడం, పాముకాటు, తేలు కాటు వంటి ఎలాంటి ఆపదలకైనా 24 గంటలు అప్రమత్తంగా ఉండి, ఆంధ్రప్రదేశ్లో ఒక్క నారాయణ హాస్పిటల్లో మాత్రమే పూర్తిస్థాయి ఎమర్జెన్సీ విభాగం కలిగి అత్యవసర సమయాల్లో అన్ని రకముల పరికరముల సహాయంతో అంబులెన్స్ సౌకర్యము, విదేశాలలో ప్రత్యేక శిక్షణ పొందిన ఎమర్జెన్సీ టెక్నీషియన్లతో పాటుగా అత్యవసర చికిత్సలలో దేశవిదేశాల్లో నైపుణ్యం సాధించిన ప్రత్యేక డాక్టర్ల బృందం పర్యవేక్షణలో ఎమర్జెన్సీ విభాగం 24 గంటలు అందుబాటులో కలదు.

## కొత్త బలగం...!

వివిధ ప్రాంతాలనుండి పలు ఆరోగ్య సమస్యలతో వచ్చు వ్యాధి గ్రస్తులకు వైద్య చికిత్సలందించి ఆరోగ్యంగా జీవించేలా... మానసికంగా ఎదిగేలా సంసిద్ధం చేసే నిపుణులైన వైద్య బృందం నారాయణ సొంతం. అదే సంకల్పబలంతో మరెన్నో పరిపుష్టమైన వైద్యసేవలు అందించేందుకు ఆరోగ్యవంతులుగా నిలిపేందుకు విచ్చేసిన వైద్య నిపుణులకు శుభాకాంక్షలు..



డా॥ పి. చైతన్యకుమార్ రెడ్డి
జనరల్ సర్జన్
జనరల్ సర్జరీ విభాగం



డా॥ పి. వినీల
గైనకాలజిస్ట్
కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా నిపుణులు

## రోగుల సందర్శనార్థం విచ్చేసే బంధువులు తప్పక పాటించవలసిన సూచనలు

### ఇవి కేవలం రోగి సౌకర్యార్థం మాత్రమే

మీరు కాని, మీ వాళ్లు ఎవ్వరైనా హాస్పిటల్ లో చేరి వైద్యం చేయించుకుంటున్నట్లయితే ఇప్పుడు చెప్పే విషయాలు జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

❖ ఆస్పత్రుల్లో చేరిన బంధువులను చూసేందుకు వెళ్లే అటెండెంట్లు తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ఈ జాగ్రత్తలన్నీ చికిత్స పొందుతున్న బంధువుల క్షేమం కోసమేనని గుర్తుపెట్టుకోవాలి. ఆస్పత్రుల పరిసరాలు శుభ్రంగా ఉండేందుకు తమ వంతు సహకారం అందించాలి. బంధువుల అటెండెంట్లు ఆస్పత్రుల్లో ముఖ్యంగా పాటించాల్సిన కొన్ని జాగ్రత్తలు..

❖ చికిత్స పొందుతున్న మీ బంధువులను చూసేందుకు ఆస్పత్రులు అనుమతించే విజిటింగ్ అవర్స్లోనే వెళ్లండి. ఒకసారి ఒకరి కంటే ఎక్కువమంది వెళ్లడం మంచిది కాదు. విజిటింగ్ అవర్స్ ముగిసిన తర్వాత రోగి పక్కనే ఉంటామని పట్టుబట్టడం కూడా మంచిది కాదు.

❖ ఆస్పత్రి పరిసరాల్లో, పేషంట్ బెడ్ దగ్గర తినడం, తాగడం, పొగతాగడం, పాన్ నమలడం, తినగా మిగిలిన పదార్థాలను, పండ్ల తొక్కలను, ఆహార పదార్థాల ప్యాకెట్లతో వచ్చే ర్యాపర్లను అక్కడికక్కడే పడేయడం మంచిది కాదు.

❖ ఆస్పత్రి ప్రాంగణంలో లేదా పేషంట్ బెడ్ సమీపంలో ఏర్పాటు చేసిన చెత్తబుట్టల్లోనే చెత్త వేయాలి. అలా కాకుండా రోగుల గదుల్లో, వరం డాలో, ఆవరణలో చెత్తా చెదారాన్ని ఎక్కడికక్కడే పడేయరాదు. ఆస్పత్రి ప్రాంగణంలో ఉండే బోర్వెల్స్ లేదా మంచి నీటి పైపుల దగ్గర ఎంగిలి పళ్లాలు, గిన్నెలు కడగరాదు.

❖ ఆస్పత్రి పరిసరాలను నిర్లక్ష్యంగా చెత్తా చెదారంతో నింపేస్తే, పరిసరాలు కాలుష్యంతో నిండిపోతాయి. ఫలితంగా ఆస్పత్రిలోని రోగులు ఈగలు, దోమలు, నల్లులు, బొద్దింకలు, ఎలుకలు వంటి వాటితో నానా ఇబ్బందులు పడే ప్రమాదకర పరిస్థితులు తలెత్తుతాయి.

❖ శస్త్రచికిత్సలు జరిగిన సందర్భాల్లో లేదా పేషంట్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసియూ) లో చికిత్స పొందుతున్నప్పుడు ఎవరినీ అనుమతించరు. అలాంటి సందర్భాల్లో రోగు లను చూసేందుకు వెళ్లే అటెండెంట్స్ వైద్యుల ఆంక్షలను సానుకూలంగా అర్థం చేసుకోవాలి.

❖ రోగుల మేలు కోరి వైద్యులు చెప్పే సూచ నలను తప్పకుండా పాటించాలి. అలా కాకుం డా రోగి వద్ద ఎక్కు మంది గుమిగూడితే రోగికి కొత్త ఇన్ఫెక్షన్స్ సోకే ప్రమాదం ఉంటుంది.

❖ డాక్టర్లు రౌండ్సుకి వచ్చినపుడు రోగి యొక్క ఆరోగ్య పరిస్థితి వివరించేటప్పుడు, ఎవరైనా అవగాహన కలిగిన వారు మాత్రమే డాక్టరు గారితో మాట్లాడటం మంచిది.

## మెడికల్ మైక్రోబయాలజీ సదస్సు వైద్యచికిత్స విధానాలపై సమగ్ర చర్చలు

*మొదటి పేజీ తరువాయి...*

పద్ధతులను చాలా విశదంగా చర్చించారు. ఈ చర్చ చాలా ప్రాముఖ్యం కలిగినది. యాంటిబయాటిక్స్ యొక్క వాడకమును, వాటి యొక్క చర్యలను, దుష్ఫలితాలను వివరించారు.

చెన్నైలోగల శ్రీరామచంద్రా మెడికల్ కాలేజ్ & రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నుంచి హాజర యిన డా॥ అనుపమ జ్యోతి కిండో గారు ఫంగస్ వ్యాధులలో వాడేటటువంటి యాంటిబయాటిక్స్ యొక్క విధివిధానాల గురించి చాలా చక్కగా వివరించారు. ఇంకా అనేక మంది ప్రొఫెసర్లు ప్రసంగించారు.

ఈ నూతన సంవత్సరం నుండి ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ మెడికల్ మైక్రోబయాలజీ ఉభయ తెలుగు రాష్ట్రాల విభాగం అధ్యక్షునిగా డా॥ పి. శ్రీనివాసులు రెడ్డి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సదస్సులో ముఖ్యంగా మైక్రో బయాలజి విభాగానికి సంబంధించిన ఉభయ రాష్ట్రాల అధ్యాపకులు మరియు పీజీ విద్యార్థులు, తదితర సంబంధిత అధికారులు, యూనివర్శిటి అధికారులు, దాదాపు 300కి మందికి పైగా హాజరయ్యారు. ఈ సదస్సు యావత్తూ ఒక అద్భుతమైన పండగలా జరిగింది. క్విజ్ లో పాల్గొన్న పీజీ విద్యార్థులకు బహుమతులను, పేపర్లు సమర్పించిన అధ్యాపకులకు ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఈ సదస్సు కో-ఆర్గనైజింగ్ సెక్రెటరీ, నారాయణ హాస్పిటల్ మైక్రో బయాలజి విభాగానికి చెందిన డా॥ వసుంధర గారు ఈ కార్యక్రమానికి వందన సమర్పణ చేశారు. ఈ సదస్సును విజయ వంతంగా నిర్వహించారు.

# పుండ్ల నుండి పురుగుల తీసివేత

## శస్త్ర విజయం


కొండయ్య(52) అనే వ్యక్తి నారాయణ హాస్పిటల్కు తీవ్రమైన జ్వరం, ముఖంలో పుండ్లు, దుర్వాసన సమస్యలతో బాధపడుతూ వచ్చాడు. ఓపి విభాగంలో పరీక్షలు నిర్వహించి అతని ముఖం, కళ్లు మరియు నాసిక రంధ్రాల్లో కళేబరాల్లో నివసించేటటు వంటి పురుగులు ఉన్నాయని డా॥ లోకేష్ గమనించారు. వెంటనే అతనిని అత్యవసరంగా ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకుని అవసరమైన రక్త పరీక్షలు, ఎండోస్కోపి పరీక్షలు నిర్వహించి వెంటనే అతనికి శస్త్ర చికిత్స నిర్వహించి సుమారు 150కి పైగా Larva (లార్వా) పురుగులను తొలగించారు. తీవ్రమైన జ్వరం మరియు పురుగులకు సంబంధించిన ఇన్ఫెక్షన్కు IV, యాంటిబయాటిక్స్ మరియు ఇతర వైద్యచికిత్సలు అందించి అతనికి ఉపశమనం కలిగించారు.

**అసలు ఈ వ్యక్తి లోనికి పురుగులు ఎలా చేరాయి ?**

సాధారణంగా మన శరీరం అన్ని చోట్ల చర్మంతో కప్పబడి ఉంటుంది. కేవలం పుండ్లు ఉన్న చోట మాత్రం మన చర్మం యొక్క రక్షణ కవచం లోపిస్తుంది. అటువంటి చోట్ల ఆ పుండ్లు నుంచి వచ్చే ద్రవ్యాలు మరియు చీము కారణంగా వివిధ రకములైన ఈగలు వాటిని చుట్టుముడుతాయి. ఈ ఈగలలో Chrysonia జాతికి చెందిన ఈగలు పెద్దవిగాను, శక్తిగలవి గాను ఉండి వాటి గుడ్లను (ఇంచుమించు) 1,00,000 గుడ్లను కేవలం 2 నిమిషాల వ్యవధిలో పెడతాయి. ఈ గుడ్లు రూపాంతరం చెంది లార్వా పురుగులుగా బయట వ్యాపించి పుండులోని ఉపరితలంకు వచ్చి జీవిస్తాయి.








**ఈ పురుగులు పుండ్లు ఉన్న ప్రతి ఒక్కరికి వస్తాయా ?**

పుండ్లు ఉండి నిర్లక్ష్యంగా ఉంటే ప్రతిఒక్కరిలో ఇవి వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా మానసిక స్తోమత లేని వారిలో ఈగలు ఆ పుండ్లలో ఎక్కువగా గుడ్లు పెట్టే అవకాశం ఉంది. అంతే కాకుండా గృహం లేనటువంటి వారిలో, శరీరంలోని పుండ్లకు సరైన పద్ధతిలో చికిత్స తీసుకోని వారిలో కూడా ఈ సమస్య ఉంటుంది.

**ఈ సమస్య ఎక్కువగా ఏ కాలంలో ఉంటుంది ?**

ఈ సమస్య అక్టోబర్ నుండి మార్చి నెలల మధ్యలో ఎక్కువ. ఆ జాతికి చెందిన ఈగలు ఈ నెలల్లో గుడ్ల నుండి లార్వాకు, లార్వా నుండి ప్యూపా(Pupa) గా మరియు తర్వాత ఈగలుగా మారుతాయి. కనుక ఈ నెలల్లో రోగులు ఎక్కువ జాగ్రత్త వహించడం మంచిది.

**ఈ సమస్యకు ఏఏ చికిత్సలు అందుబాటులో ఉంటాయి ?**

"Prevention is better than cure" అనే ఇంగ్లీష్ సామెతను గుర్తుపెట్టుకుంటే ఏ చికిత్స కూడా అవసరం లేకుండా ఉంటుంది.



డా॥ పి.లోకేష్
అసిస్టెంట్ ప్రొఫెసర్
చెవి, ముక్కు, గొంతు వ్యాధుల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్

ఒకవేళ పురుగులు ఏర్పడిన వారికి వాటని త్వరితగతిన పుండ్లలోని బొరియల్లో నుండి తీసివేయాలి. దీనికి Turpentain Oil, Spirit, Ether లాంటి ఘాటైన రసాయనాలు ఉపయోగిస్తే ఆ పురుగులు పుండ్లలోని లోపలి భాగం నుంచి పై భాగంకు వస్తాయి. అప్పుడు వాటిని సులువుగా తీసివేయవచ్చు. దీనితో పాటు డయాబెటిస్ ఉన్నవారిలో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంచుకోవాలి. IV, Antibiotics, Daily Debridements మరియు Dressings కూడా అవసరం అవుతాయి.

# మాకు "దైవసమానులు" - ఈ డాక్టర్లు

## స్పందన...

నాపేరు బి.శ్రీనివాసరావు మాది ప్రకాశం జిల్లా, చీరాల మండలంలోని ఈపూరుపాళెం గ్రామం. నా కుమారుడు బూదాటి



అజయ్‌కృష్ణ వయస్సు 12 సంవత్సరములు. బాబు పుట్టుకతోనే గుండెలో లోపంతో పుట్టినాడు. అప్పటి నుండి నేను బాబుకి వైద్యం కోసం దేశంలోని అనేక మహానగరాలు (చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, కలకత్తా) తిరిగి అనేక ప్రముఖ హాస్పిటల్స్‌లో చూపించాను. అక్కడి వైద్యులు అందరూ బాబుకు ఆపరేషన్ చాలా కష్టమైనదని, బాబు ప్రాణానికి హాని ఉంటుందని చెప్పినారు. బాబుకి మూడున్నర సంవత్సరం వయస్సులో హైదరాబాద్‌లోని ఓ హాస్పిటల్‌లో ఆపరేషన్ చేశారు. తరువాత మళ్లీ బాబుకి ఆరోగ్య సమస్యలు వచ్చాయి. అప్పుడు మేము నెల్లూరులోని నారాయణ హాస్పిటల్‌కి వచ్చి కార్డియోథొరాసిక్ సర్జన్ డా|| ధ్వారకానాథ్‌ను సంప్రదించాము.

డాక్టరు మా బాబుకి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, గుండె శస్త్రచికిత్స అవసరమని, ఇందుకు నాలుగు రకాల శస్త్రచికిత్సా పద్ధతులు ఉన్నాయని, అందులో పౌంటేన్ ఆపరేషన్ విధానం వలన బాబుకి ఎటువంటి ఇబ్బంది ఉండదని చెప్పి, తీవ్ర నిరాశతో ఉన్న మాలో కొండంత ధైరాన్ని నింపారు. తర్వాత మా అనుమతితో బాబుకి పౌంటేన్ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించి మా బాబుని కాపాడారు. ఇప్పుడు మా బాబు ఆరోగ్యం చాలా బాగుంది. ఇది మా బాబుకి నారాయణ హాస్పిటల్ వైద్యులు ప్రసాదించిన పునర్జన్మ. ఇందుకు నేను డా|| ధ్వారకానాథ్ గారికి, డా|| హరీష్ గారికి, ఇతర వైద్యనిపుణులకు నా కృతజ్ఞతలు, వీరు మాకు దైవ సమానులు. ఇంత గొప్ప హాస్పిటల్ మనకు చేరువలో ఉండడం మన అదృష్టం, మెరుగైన వైద్యసేవలు, అత్యాధునిక పరికరాలు, సదుపాయాలు, నిపుణులైన వైద్యులను మనకు అందుబాటులో ఉంచిన నారాయణ విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ డా|| నారాయణ గారికి, మేము జీవితాంతం ఋణపడి ఉంటాము. ఈ ఆపరేషన్‌కి మాకు సుమారు రెండు లక్షలకు పైగా ఖర్చు అయింది. ఈ మొత్తాన్ని కూడా సి.ఎం రీలీఫ్ ఫండ్ ద్వారా మాకు అందించిన రాష్ట్రముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మా కృతజ్ఞతలు.

❁❁❁

## ప్రశ్న - సమాధానం

# నన్ను (బి.పి.) నియంత్రించండి.. జీవనశైలిని మార్చుకోండి..


డా|| జె. అపర్ణ, M.D. (Gen.)
సీనియర్ రెసిడెంట్
సాధారణ వ్యాధుల చికిత్సా విభాగం


డా|| బి. రవితేజ, M.D. (Gen.)
సీనియర్ రెసిడెంట్
సాధారణ వ్యాధుల చికిత్సా విభాగం



**ప్ర : డాక్టరు గారు నాకు కొంచెం బీపీ ఉంది అదేమి అంత ప్రమాదం కాదు కదా?**

జ : కొందరు సరిగా పట్టించుకోవటం లేదుగానీ అధిక రక్తపోటు (హైబీపి) అతి పెద్ద సమస్య. రక్తపోటును నియంత్రణలో ఉంచుకోకపోతే మన శరీరంలో అత్యంత కీలకమైన రక్తనాళాలను ఇది తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఫలితంగా ఆపాదమస్తకం మెదడు నుండి కాళ్ల వరకూ ఎన్నో ప్రమాదకర సమస్యలు ముంచుకొస్తాయి. వీటిలో చాలాభాగం ప్రాణాంతకంగానూ పరిణమిస్తాయి. అయినా కొంత మంది అసలు హైబీపి ఉన్న విషయం తెలుసుకోలేకపోవడం, లోలోపల కీలక అవయవాలను కబళించే వరకూ నిర్లక్ష్యం చేస్తుంటారు. ప్రస్తుతం మన సమాజంలో ఎక్కువ మంది ఎదుర్కొంటున్న సమస్య హైబీపి. ఇది ఉందని తెలిసిన కొంతమంది ఆ ఏదో కొంచెం పెరిగింది, మైల్డ్ బీపీ ఉంది అనుకుంటూ బీపీని తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తున్నారు. కానీ బీపి ఉండాల్సిన దానికంటే కాస్త పెరిగినా ముప్పు ముప్పే. పైగా అగ్నికి ఆజ్యంలా దీనికి మధుమేహం, హై కొలెస్ట్రాల్ వంటివి తోడైతే ఇక జరిగే నష్టం అపారం.

**ప్ర : కళ్లు తిరగడం, తలనొప్పి, నీరసంగా ఉంటే బీపీ లక్షణాలుగా భావించవచ్చా ?**

జ : చాలా మంది బీపీ ఉంటే కళ్లు తిరుగుతాయి, తలనొప్పి ఉంటుంది, నీరసంగా ఉంటుందని భావిస్తారు. కానీ ఇది అపోహ మాత్రమే. బీపీ తీవ్రంగా ఉన్నపుడు నడుస్తున్నపుడు ఆయాసం, తలనొప్పి, కళ్లు తిరగడం వంటి కొన్ని లక్షణాలు కనబడొచ్చుగానీ, బీపీ ఓ మోస్తరుగా ఉంటే పైకి ఎలాంటి లక్షణాలు కనబడవు కానీ లోపల జరగాల్సిన నష్టం మాత్రం సైలెంట్‌గా జరిగిపోతుంది. పైగా హైబీపీ కారణంగా తలెత్తే దుష్ప్రభావాలు కూడా వెంటనే బయటపడేవి కావు. దీన్ని నిర్లక్ష్యం చేసేకొద్దీ క్రమేపీ అది గుండెపోటు, పక్షవాతం, మూత్రపిండాల వైఫల్యం వంటి తీవ్ర సమస్యలను తెచ్చిపెడుతుందని మర్చిపోకూడదు.

**ప్ర : హైబీపీని దీర్ఘకాలం గుర్తించలేకపోవటం వలన ఎటువంటి సమస్యలు తలెత్తుతాయి?**

జ : నిర్లక్ష్యం చేయడం వలన తీవ్రమైన సమస్యలే తలెత్తుతాయి. మన దేశంలో నానాటికి మూత్రపిండాల సమస్యలు పెరిగిపోతుండటానికి మధుమేహం, హైబీపీలే ప్రధాన కారణాలు. పక్షవాతం కేసుల్లో సుమారు 50%, గుండెపోటు, రక్తనాళాల సమస్యల్లో సూమారు 50% హైబీపీ వల్ల సంభవిస్తున్నవే, ఇవే కాదు హైబీపీ కారణంగా గుండె నుంచి బృహద్ధమని ఉబ్బిపోవటం, అది చిట్లిపోవడం వంటి అత్యవసర, ప్రాణాంతక సమస్యలూ పొంచి ఉంటాయి.

**ప్ర : హైబీపీని జీవనశైలి మార్పులతో ఎలా నియంత్రించుకోవచ్చు ?**

జ : ఆహారంలో ఉప్పు ఎక్కువగా ఉండటం ఖచ్చితంగా బీపీని పెంచుతుంది, ఉప్పు తక్కువ తినే సమాజాల్లో హైబీపీ సమస్య తక్కువగా ఉండటమే దీనికి తార్కణం. ఆహారంలో ఉప్పు తగ్గించటం చాలా అవసరం. సామాజికంగా కూడా ఈ ప్రయత్నం జరగాలి, ఊరగాయ పచ్చళ్లు, అప్పడాలు, వడియాలు, రెడీమేడ్ ఆహారపదార్థాలు ఇలా అన్నింటా ఉప్పు చాలా ఎక్కువగా ఉంటుందని మర్చిపోవద్దు. ఉప్పు తగ్గించగలిగితే బీపీ దానంతట అదే కొంతకాలానికి కొంతైనా తగ్గే అవకాశం ఉంటుంది. ఆహారంలో పండ్లు, కూరగాయాలు సమృద్ధిగా తీసుకుంటే బీపీ తగ్గే అవకాశం ఉంటుంది. పండ్లలో పోటాషియం బీపీ తగ్గేందుకు బాగా దోహదం చేస్తుంది. అధిక బరువు ఉంటే ఖచ్చితంగా పెరుగుతుంది, కాబట్టి తగినంత బరువు ఉండేలా చూసుకోవాలి. బరువు కొంత తగ్గించినా దాని కారణంగా బీపీ కొంతైనా తగ్గుతుంది. రోజూ లేదా కనీసం వారానికి నాలుగైదు సార్లు వేగంగా నడవటం వంటి వ్యాయామాలు చేయడం వలన కొంతైనా బీపీ తగ్గుతుంది. పొగత్రాగడం, మద్యంసేవించటం వంటి అలవాట్లను మానెయ్యాలి. వీటిని జీవనశైలిలో చేసుకోవాల్సిన మార్పులుగా చెబుతున్నప్పటికీ అందరూ వీటినే జీవన శైలిగా అలవరచుకోవడం ఉత్తమం.

**ప్ర : బీపీని ఏ స్థాయిలో ఉంటే సాధరణంగా భావించొచ్చు ?**

జ : సాధారణంగా రక్తపోటు 120/80 గా ఉంటే నార్మల్‌గా ఉన్నట్టే చెప్పుకుంటాం కానీ వాస్తవానికి అంతకన్నా తక్కువగా 115/75 దగ్గరే ఉండేలా చూసుకోవడం ఉత్తమం. కాకపోతే దీన్ని మందులతో కాకుండా జీవనశైలి మార్పులు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఇక నార్మల్ దాటుతున్న కొద్దీ జీవనశైలి మార్పులను ఖచ్చితంగా పాటించాలి.

**ప్ర : ప్రీహైపర్‌టెన్షన్ ఉన్న వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ?**

జ : ప్రీహైపర్‌టెన్షన్ ఉన్నవారు జాగ్రత్తలు తీసుకోకపోతే కొన్నేళ్ల తర్వాత తప్పకుండా హైబీపీలోకి వెళ్లిపోయే అవకాశం ఉంది. దీనిని గుర్తించడం ముఖ్యం. మధ్య వయస్కులు ఏ సమస్యతో ఆసుపత్రికి వెళ్లినా బీపీ పరీక్ష చేయించుకోవాలి, ఇలా చెయ్యకపోవడం వలన చాలా మందికి తెలియకుండానే ఉండిపోతుంది దీర్ఘకాలంలో దుష్ప్రభావాలు ముంచుకొస్తున్నాయి.

**ప్ర : మందులు ఎవరికి అవసరం ?**

జ : ఎవరికైనా 140/90 కంటే తక్కువగా ఉన్నపుడే అంటే ప్రీహైపర్‌టెన్షన్ దశలోనే మందులతో చికిత్స అవసరమవుతుంది. మధుమేహం ఉన్నవారికి, ఇప్పటికే దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులు గలవారు అంటే మూత్రపిండాల్లో రక్తం శుద్ధి రేటు (గ్లోమెరులో ఫిల్టరేషన్ రేట్) నిమిషానికి 60 కన్నా తగ్గిన వారికి రక్తపోటు ప్రీహైపర్‌టెన్షన్ దశలోనే మందులతో చికిత్స అవసరం. వీరు కేవలం జీవనశైలి మార్పుల మీదే ఆధారపడితే ఉపయోగం ఉండదు. స్థూలంగా ఇతరత్రా దుష్ప్రభావాలు ఏమిలేకుండా కేవలం బీపీ ఒక్కటే ఉన్నవారికి అది 140/90 మించితే గానీ మందులతో చికిత్స అవసరం ఉండదు. వీరు జీవనశైలి మార్పులతో దీన్ని నియంత్రణలోకి తెచ్చుకోవాలి గానీ మధుమేహం, కిడ్నీ జబ్బులు, గుండెపోటు ముప్పులున్న వారిలో 130/80mm కంటే పెరుగుతున్నప్పుడే మందులు వాడి నియంత్రణలోకి తేవడం ముఖ్యం.

# అదుపులేని మధుమేహమే... కిడ్నీ ముప్పుకు చిరునామా

తెలుసుకుందాం..!



డా॥ కె. ప్రవీణ్ కుమార్
ప్రొఫెసర్ & హెచ్.ఒ.డి
డిపార్ట్‌మెంట్ ఆఫ్ నెఫ్రాలజీ
నారాయణ హాస్పిటల్

దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధికి ప్రధాన కారణం మధుమేహం (డయాబెటిస్) నియంత్రణలో లేని దుష్ఫలితంగా ఎక్కువ శాతం మంది మూత్ర పిండాల వైఫల్యానికి గురై, మృత్యు వాత పడటం జరుగుతుంది. డయాబెటిస్ మూలంగా సంక్రమించే కిడ్నీ ఫెయిల్యూర్ గురించి అవగాహన కల్పించడమే ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. దాదాపు అరవై రకాల వ్యాధులు సంక్రమించడానికి డయాబెటిసే ప్రధాన కారణం అవుతుందని పరిశోధనలో గుర్తించడం జరిగింది. దీర్ఘకాలికంగా డయాబెటిస్ అనే వ్యాధితో బాధపడేవారు ఎక్కువ శాతం మంది, డయాబెటిస్ కిడ్నీ ఫెయిల్యూర్‌కి గురవుతున్నారు. మానవ శరీరంలోని విసర్జక వ్యవస్థలో, కిడ్నీలు అతి ప్రధానమైన పాత్ర పోషిస్తుంటాయి. శరీరంలోని పక్కటెముకల క్రింద వెనుక భాగంలో వెన్నెముకకు ఇరువైపులా ఈ కిడ్నీలు అమరి ఉంటాయి. ఒక్కొక్క కిడ్నీ పొడవు 11 సెం.మీ, వెడల్పు 6 సెం.మీ, మందం 3 సెం.మీలతో కలిగి బరువు 150 గ్రాములు ఉంటుంది. అందులో సూక్ష్మాతి, సూక్ష్మమైన నెఫ్రాన్స్ అనే ఫిల్టర్స్ ఉంటాయి. ఇవి అనుక్షణం, అవిశ్రాంతంగా రక్తాన్ని వడపోస్తూ, రక్తంలోని విషవ్యర్థ మలిన పదార్థాలను, మూత్రరూపంలో బయటకు పంపుతుంటాయి. ఈ రక్త వడపోత కార్యక్రమంలో అంతరాయం ఏర్పడటాన్నే కిడ్నీ ఫెయిల్యూర్ అని అంటారు.


**కిడ్నీలో మూత్రం జారీ అయ్యే విధానం :**

కిడ్నీలో మూత్రం ఉత్పత్తి అయి బయటకు వచ్చే విధానం చాలా సంక్లిష్టమైనది. మూత్రం అనేది రక్తం ఫిల్టర్ అయ్యే క్రమంలో ఏర్పడుతుంది. రక్తనాళం ద్వారా కిడ్నీలో ప్రవేశించిన రక్తము ఫిల్టర్ అవుతూ ముందుకు వెళుతుంది. ఈ రక్త వడపోత కార్యక్రమంలో శరీరానికి కావలసిన అనేక రకాలైన పదార్థాలు రీ-అబ్‌సార్బ్ (=ఘుఎంశీఏ) అవుతూ చివరకు మూత్రం మిగులుతుంది. ఈ వడపోత కార్యక్రమం అంతా మూడు విధాలుగా ఉంటుంది.

**గ్లోమెరులర్ ఫిల్ట్రేషన్ :**

ప్రతి కిడ్నీలోనూ సుమారు 12 లక్షల నెఫ్రాన్స్ అనబడే నిర్మితాలు ఉంటాయి. ప్రతి నెఫ్రాన్ నందు అతి సూక్ష్మమైన రక్తనాళముల సమూహం ఉంటుంది. దీనినే గ్లోమెరుల ఫిల్ట్రేషన్ అంటారు. రక్తం ముందు వడపోత జరిగేది ఇక్కడే. వడగట్టబడిన మిగిలిన ద్రవం తరువాత బోమన్స్ కాప్స్యూల్స్ లోకి ప్రవేశిస్తుంది. 24 గంటల్లో సుమారు 180 లీటర్ల రక్తం గ్లోమెరులై నందు ఫిల్టర్ అవుతూ ముందుకు వెళుతుంది. బోమన్స్ కాప్స్యూల్స్ నందు కూడా ఈ వడపోత కార్యక్రమంలో కొన్ని పోషక పదార్థాలు రీ-అబ్‌సార్బ్ అవుతూ మిగిలిన ద్రవం ముందుకి వెళుతుంది. బోమన్స్ కాప్స్యూల్స్ దానిలో ఉండే గ్లోమెర్యులన్‌ను కలిపి “మాల్పిఘిమన్ బాడీ” అంటారు.

**DIABETIC NEPHROPATHY**
KIDNEY DISEASE




మాల్పిఘిమన్ బాడీకి కనెక్ట్ అయినటువంటి రీనల్ ట్యూబ్యుల్స్ నందు చివరి వడపోత కార్యక్రమం మొదలవుతుంది. ఈ ట్యూబ్యుల్స్ నందు కూడా పోషక పదార్థాలు రీ-అబ్‌సార్బ్ అవుతూ సుదీర్ఘంగా ప్రయాణించి మూత్రం బిందు క్రమంలో యూరెటర్ అనే మూత్ర నాళం గుండా మూత్రాశయానికి చేరుతుంది. మూత్రాశయం మూత్రంతో నిండిన తరువాత మూత్ర విసర్జన వాంఛ కలిగినపుడు మూత్రం విసర్జించబడుతుంది. కిడ్నీలోని నెఫ్రాన్స్ నందు జరిగే ఈ రక్త వడపోత కార్యక్రమంలో గ్లోమెరులైలో గానీ, బోమన్స్ కాప్స్యూల్స్‌లో గానీ రీనల్ ట్యూబ్యూల్స్‌లో గానీ అంతరాయం ఏర్పడినా, మూత్ర వ్యవస్థలో ఏ చిన్న ఆటంకం ఏర్పడినా కిడ్నీ ఫెయిల్యూర్‌కి దారితీస్తుంది.

మధుమేహం వలన కలిగే కిడ్నీవ్యాధిని మూడు దశలుగా విభజించవచ్చు.

**మొదటి దశ :**

కిడ్నీ వ్యాధి మొదట దశలో మూత్రంలో స్వల్ప పరిమాణంలో ఆల్బుమిన్ పోవడం కన్పిస్తుంది. దీనినే “మైక్రోఆల్బుమినూరియా” అని అంటారు. కిడ్నీ ఫెయిల్యూర్‌కి మొదటి సూచన ఇది. దీనిని సకాలంలో గుర్తిస్తే చికిత్స ద్వారా నివారించుకోవచ్చు. మొదటిదశలో సీరంక్రియాటిన్, బ్లడ్‌యూరియా మామూలు స్థాయిలోనే ఉంటాయి. ఐదు సంవత్సరాలుగా డయా బెటిస్ వ్యాధితో బాధపడేవారిలో ఎక్కువ శాతం మంది ఈ మైక్రో ఆల్బుమినూరియా అనే కిడ్నీ వ్యాధి మొదటి దశకు గురవు తుంటారు. ఈ మొదటి దశలో లక్షణాలు పెద్దగా కనిపించవు. అందువలన ప్రతి డయాబెటిక్ పేషంట్ సంవత్సరానికి ఒకటి, రెండుసార్లు కిడ్నీలకు సంబంధించిన అన్ని రకాల పరీక్షలు చేయిస్తూ డాక్టరు సలహా పొందడం చాలా మంచిది.

**రెండవదశ :**

మూత్రంలో నుండి ఆల్బుమిన్ కొద్దికొద్దిగా పోవడం ప్రారంభించిన కొద్ది కాలానికి పరిస్థితి ముదిరి పెద్ద మొత్తంలో ఆల్బుమిన్ పోవడం మొదలవుతుంది. ఈ పరిస్థితినే “ప్రొటినూరియా” అంటారు. ఇది కూడా డయాబెటిస్ వచ్చిన 10 నుండి 15 సంవత్సరాల వ్యాధిగ్రస్తులలో ఎక్కువ శాతం మందికి సంక్రమిస్తుంది. మూత్రంలో నుండి ప్రోటీన్ నిరంతరం అధిక మోతాదులో బయటకు పోతుందంటే ఇక ఆ వ్యక్తి కిడ్నీలు పూర్తిగా పాడవడానికి సూచనగా భావించాలి. దీనినే కిడ్నీ వ్యాధి రెండవదశగా గుర్తించడం జరుగుతుంది. ఈ రెండవదశలో సీరం క్రియాటిన్, బ్లడ్‌యూరియా నార్మల్ స్థాయిలోనే కనబడతాయి. యూరిన్‌లో ఆల్బుమిన్ ‘టు ప్లస్’ గా కూడా కనిపిస్తుంది. రెండవ దశలోని కిడ్నీ ఫెయిల్యూర్‌లో కొన్ని లక్షణాలు స్పష్టంగా కనబడతాయి. శరీరం నుండి బయటకు వెళ్లవలసిన ద్రవాలు పూర్తిగా బయటకు వెళ్లక పోవడం వలన కాళ్లు, పాదాలు వాపులు కనిపిస్తాయి. రక్తంలో మార్పులు సంభవించి చర్మానికి దురదలు, అలసట, ఆకలి లేకపోవడం,బద్ధకంగా ఉండటం, మొదలగు లక్షణాలు రెండవదశలో కనబడతాయి.

**మూడవదశ :**

కిడ్నీలోని రక్తం వడపోత యూనిట్లయిన నెఫ్రాన్స్ పూర్తిగా దెబ్బతింటే శరీరం నుండి బయటకు వెళ్లవలసిన విషవ్యర్థ మలిన పదార్థాలు బయటకు వెళ్లకుండా, శరీరంలోనే ఉండిపోతాయి. ఇది అంతిమ స్థితి, కిడ్నీలు పూర్తిగా పాడయినటువంటి స్థితి అనికూడా అంటారు. డయాబెటిస్ టైప్-1 వారు ఎక్కువ శాతం మంది ఈ కిడ్నీ ఫెయిల్యూర్‌కి గురవుతారు. డయాబెటిస్ టైప్-2 వారికి అధిక రక్తపోటు కూడా ఉంటే వీరు కూడా కిడ్నీ ఫెయిల్యూర్‌కి గురికావచ్చు. ముఖ్యంగా డయాబెటిస్ వ్యాధితో 20 సంవత్సరాలు పైబడిన వారు ఎక్కువ శాతం మంది ఈ కిడ్నీ ఫెయిల్యూర్‌కి గురవుతుంటారు. మూడవదశ కిడ్నీ ఫెయిల్యూర్ అత్యంత ప్రమాదకరమైనది. ప్రాణాపాయ స్థితి ఎప్పుడైనా ఏర్పడవచ్చు. ఈ మూడవ దశ కిడ్నీ ఫెయిల్యూర్‌లో సీరం క్రియాటిన్, బ్లడ్‌యూరియా రీడింగ్‌లు నార్మల్ స్థాయి నుండి బాగా పెరుగుతాయి. యూరిన్ ఆల్బుమిన్ కూడా ‘త్రీ ప్లస్’ గా కనబడుతుంది. అధిక నీరసం, నిరంతరం వాంతులు, కళ్లుతిరగడం, ఆకలి లేకపోవడం, శరీరం అంతా వాపులు కనబడతాయి.

**షుగర్ వ్యాధి వలన వచ్చే కిడ్నీ ఫెయిల్యూర్ రకాలు :**

**కిడ్నీ ఫెయిల్యూర్ అనేది ముఖ్యంగా రెండు రకాలుగా ఉంటుంది అవి**

1. ఎక్యూట్ కిడ్నీ ఫెయిల్యూర్, 2. క్రానిక్ కిడ్నీ ఫెయిల్యూర్. ఈ రెండు ఫెయిల్యూర్‌కి కొంత తేడా ఉంటుందని గమనించాలి.

ఎక్యూట్ కిడ్నీ ఫెయిల్యూర్: ఏదైనా బలమైన కారణాల వలన కిడ్నీ అకస్మాత్తుగా పని చేయకపోవడాన్ని ఎక్యూట్ కిడ్నీ ఫెయిల్యూర్ అని అంటారు. ఇది తాత్కాలికంగా సంభవించే కిడ్నీ ఫెయిల్యూర్. సరైన సమయంలో మంచి చికిత్స చేస్తే కిడ్నీలు త్వరగా తమ యొక్క సామర్థ్యం పుంజుకుని యధావిధిగా పనిచేస్తాయి. డయాబెటిస్ ఎక్యూట్ కిడ్నీ ఫెయిల్యూర్ ప్రధాన కారణాలు మూత్రంలో ఇన్‌ఫెక్షన్, నొప్పి నివారణ మాత్రలు వాడటం, నాటు మందులు వాడటం, కిడ్నీ మీద ప్రభావం చూపే యాంటిబయాటిక్స్ వాడటం వలన కిడ్నీలు తాత్కాలికంగా వైఫల్యం చెందుతాయి. ఈ ఎక్యూట్ కిడ్నీ ఫెయిల్యూర్‌కి సరైన చికిత్స చేయనట్లయితే ప్రాణాపాయ స్థితి ఏర్పడుతుంది.

**క్రానిక్ కిడ్నీ ఫెయిల్యూర్ :**

నియంత్రణలో లేని మధుమేహం, అధిక రక్తపోటు, అధిక కొలస్ట్రాల్, తరచూ మూత్రంలో ఇన్‌ఫెక్షన్, గుండె జబ్బులు మొదలగువాటిని నియంత్రణలో ఉంచుకోకపోవడం మూలంగానే ఎక్కువ శాతం మంది క్రానిక్ కిడ్నీ ఫెయిల్యూర్‌కి గురవుతున్నారు. క్రానిక్ కిడ్నీ ఫెయిల్యూర్‌కి ఆధునిక వైద్య విధానంలో జీవితాంతం “డయాలసిస్ ” చేయించుకోవడం లేదా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకోవడం తప్పనిసరి.

**కారణాలు :**

కిడ్నీ ఫెయిల్యూర్‌కి అనేక కారణాలున్నాయి. పుట్టుకతో జన్యుపరంగా వచ్చే వ్యాధులు తరువాత కాలంలో కిడ్నీ ఫెయిల్యూర్‌కి దారితీస్తాయి. మూత్రమండల వ్యవస్థలో ఏ అవయవానికైనా ఇన్‌ఫెక్షన్ సోకినపుడు, సరైన చికిత్స చేయించనట్లయితే కిడ్నీ ఫెయిల్యూర్‌కి దారితీయవచ్చు. దీర్ఘకాలంగా డయాబెటిస్, అధికరక్తపోటు, గుండె జబ్బులకి సరైన చికిత్స తీసుకోని వారిలో ఎక్కువ శాతం మంది కిడ్నీ వైఫల్యానికి గురవుతుంటారు. మన శరీరాన్ని రక్షించాల్సిన వ్యాధినిరోధక శక్తి మన మూత్రపిండాలపైనే దాడి చేస్తే అవి దెబ్బతింటాయి. దీనినే గ్లోమెరులైనెఫ్రైటిస్ అని అంటారు.

**లక్షణాలు :**

రెండు మూత్రపిండాలు పూర్తిగా చెడిపోయిన వారిలో లక్షణాలు ఈ విధంగా ఉంటాయి. ముఖము, పొట్ట, కాళ్లు, పాదాలకు బాగా నీరు పడుతుంది. ఆహారం తీసుకున్న వెంటనే వాంతి వచ్చినట్లుగా ఉంటుంది. మూత్ర విసర్జనలో మార్పులు సంభవిస్తాయి. రోజు మొత్తంలో మూత్రం దాదాపు 500 మి.లీ. మాత్రమే జారీ అవుతుంది. ఆకలి తగ్గిపోవడం, బరువు తగ్గిపోవడం, బద్ధకంగా ఉండడం, తలనొప్పి, కళ్లుతిరగడం, ఒళ్లంతా దురదలుగా ఉండటం, మగత మొదలగు లక్షణాలు ఉంటాయి.

**వ్యాధి నిర్ధారణ :**

క్రానిక్ కిడ్నీ ఫెయిల్యూర్‌ని నిర్ధారించడానికి పలు రకాల పరీక్షలు నిర్వహించవలసి ఉంటుంది. కిడ్నీ ఫెయిల్యూర్ వ్యాధి నిర్ధారణకు అత్యంత ప్రాధాన్యత ఉంది.

**కిడ్నీ ఫెయిల్యూర్‌కి నిర్వహించే ప్రధాన పరీక్షలు :**

సీరం క్రియాటిన్, బ్లడ్‌యూరియా, యూరిక్ యాసిడ్, ప్రోటీన్స్ మొదలైనవి సాధారణ స్థాయికంటే ఎక్కువగా పెరుగుతాయి. ఆల్బుమిన్ త్రీప్లస్‌గా ఉంటుంది, అల్ట్రాసౌండ్ స్కానింగ్, ఐసోటోప్ స్కాన్ ద్వారా కూడా కిడ్నీ వైఫల్యాన్ని గుర్తించవచ్చు. రీనల్ బయాప్సీ ద్వారా కిడ్నీ ఎంత శాతం దెబ్బతిన్నదీ, ఎందుచేత దెబ్బతిన్నది పూర్తిగా తెలుసుకోవచ్చు.

# వైద్య ఆచార్య



| | | |
|---|---|---|
| పేరు | : | **డా॥ వింజం వెంకటశేషమ్మ** |
| స్వస్థలం | : | నెల్లూరు |
| ఎంబీబీఎస్ | : | శ్రీవెంకటేశ్వర వైద్య కళాశాల, తిరుపతి (1975–1980) |
| ఎం.డి | : | శ్రీవెంకటేశ్వర వైద్య కళాశాల, తిరుపతి (1997–2000) |
| అనుభవం | : | అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ గా మొత్తం 19 సంవత్సరాలు. |
| ప్రస్తుతం | : | ఆచార్యులు, మానసిక వైద్య విభాగము, నారాయణ వైద్య కళాశాల |
| ఆసక్తి | : | జనరల్ సైకియాట్రి, సూసైడ్ ప్రివెన్షన్. |
| ఎగ్జామినర్ | : | తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ లోని వివిధ విశ్వవిద్యాలయాలు<br>Sub Investigator in ECA. WHO Study |
| సభ్యత్వం | : | ఇండియన్ సైకియాట్రి సొసైటీ సభ్యులు<br>ఆంధ్రప్రదేశ్ సైకియాట్రి సొసైటీ సభ్యులు<br>ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు |
| నినాదం | : | "సేవాదృక్పధం" |




స్పెషలిస్ట్ డాక్టర్ల కేరాఫ్ అడ్రస్!
అన్ని రకాల వైద్య పరీక్షలకు వన్ & ఓన్లీ డెస్టినేషన్ !!
ఇప్పుడు నెల్లూరు పొగతోటలో...
72888 89696

నారాయణ స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్

* అన్ని స్పెషాలిటి మరియు సూపర్ స్పెషాలిటి విభాగాలలో అగ్రశ్రేణి డాక్టర్లచే వైద్యసేవలు
* అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దబడిన ల్యాబొరేటరీ * ఇంటివద్దకే నర్సింగ్ కేర్, శాంపిల్ కలెక్షన్ మరియు మెడిసిన్ డెలివరీ
* అన్ని వేళలా అందుబాటులో ఎమర్జెన్సీ కేర్ * 24 గంటలు ఫార్మసీ సేవలు * ప్రివెంటివ్ హెల్త్‌కేర్ చెకప్ ప్యాకేజెస్

Day Clinics (9 am to 9 pm)





నారాయణ డయాగ్నోస్టిక్ సెంటర్


24/7 ఎమర్జెన్సీ కేర్ డా॥ శ్రీనివాస్, ఎమర్జెన్సీ ఫిజిషియన్

నారాయణ స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్
16-2-227, గాంధీనగర్, సండే మార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు.
ఫోన్ : 0861-2358999, 2358912, 7288889689



ఎంతో మంది నవమాసాల తల్లులు...
అప్పుడే గర్భం దాల్చిన అమ్మలు...
మొదటసారి తల్లి అయిన అమ్మాయిలు...
ఆరోగ్యవంతమైన బోసినవ్వులు పూయిస్తు చిన్నారులు...
అందరి ఇంటి ఆనందాలమూట, అందరినోట ఒకే మాట...
నారాయణ మాతృసేవా పథకం
అమ్మతనానికి కమ్మనైన పథకం
పూర్తి వివరములకు సంప్రదించండి
Cell : 9490166055


ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

## నారాయణ వైద్యశాలలోని విభాగాలు

**NAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్**



పడకలు : 1,440
ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200
ఆపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,
ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

NABL వారి ప్రమాణాలు పాటిస్తూ వారి ఆమోదం పొందిన లాబొరేటరీలు

దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

### స్పెషాలిటీ విభాగాలు

* సాధారణ వ్యాధులు
* శస్త్ర చికిత్సలు
* కీళ్ళు, ఎముకల చికిత్స
* అత్యవసర చికిత్స
* కాన్పులు మరియు గర్భకోశవ్యాధులు
* చిన్నపిల్లల వ్యాధులు
* కంటి వ్యాధులు
* శ్వాసకోశవ్యాధులు
* చెవి, ముక్కు గొంతు వ్యాధులు
* చర్మవ్యాధులు
* మానసిక వ్యాధులు
* దంత వ్యాధులు
* రేడియాలజి
* అనస్థీషియా

### సూపర్ స్పెషాలిటీ విభాగాలు

* గుండె సంబంధిత వ్యాధులు
* గుండె శస్త్రచికిత్సలు
* మెదడు నరాల చికిత్సలు
* మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు
* కిడ్నీ వ్యాధులు
* మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స
* ఎండో క్రైనాలజి
* ఉదరకోశ వ్యాధులు
* ఉదరకోశ శస్త్రచికిత్సలు
* ప్లాస్టిక్ సర్జరి
* నియోనెటాలజి

సంప్రదించవలసిన అధికారులు

**డా॥ జి. సుబ్రహ్మణ్యం** (డైరెక్టర్)
**డా॥ ఎస్. విజయ్ కుమార్** (కో-ఆర్డినేటర్)
**డా॥ విజయమోహన్ రెడ్డి చెన్నా రెడ్డి** (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)
**డా॥ శ్రీరామ్ సతీష్** (ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్)
**డా॥ డి. రామ్మోహన్** (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
**సి.హెచ్. భాస్కర్ రెడ్డి** (ఎ.జి.ఎం)